# సంఖ్యా కాండము 11వ అధ్యాయము

## మాంసాపేక్షతో ఇశ్రాయేలీయుల సణుగుడు

1 జనులు ఆయాసమునుగూర్చి సణుగుచుండగా అది యెహోవాకు వినబడెను; యెహోవా దాని వినినప్పుడు ఆయన కోపము రగులుకొనెను; యెహోవా అగ్ని వారిలో రగులుకొని ఆ పాళెములో నొక కొనను దహింపసాగెను. 2 జనులు మోషేకు మొఱపెట్టగా మోషే యెహోవాను వేడుకొనినప్పుడు ఆ అగ్ని చల్లారెను. 3 యెహోవా అగ్ని వారిలో రగులుకొనినందున ఆ చోటికి తబేరా అను పేరు పెట్టబడెను. 4 వారి మధ్యనున్న మిశ్రితజనము మాంసాపేక్ష అధికముగా కనుపరచగా ఇశ్రాయేలీయులును మరల ఏడ్చి మాకెవరు మాంసము పెట్టెదరు? 5ఐగుప్తులో మేము ఉచితముగా తినిన చేపలును కీరకాయలును దోసకాయలును కూరాకులును ఉల్లిపాయలును తెల్లగడ్డలును జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. ఇప్పుడు మా ప్రాణము సొమ్మసిల్లెను. 6 ఈ మన్నా కాక మా కన్నులయెదుట మరేమియు లేదని చెప్పుకొనిరి. 7 ఆ మన్నా కొతిమెరగింజలవలె ఉండెను. చూపునకు అది బోళమువలె ఉండెను. 8 జనులు తిరుగుచు దానిని గూర్చుకొని తిరుగుట విసిరి లేక రోట దంచి పెనముమీద కాల్చి రొట్టెలు చేసిరి; దాని రుచి క్రొత్తనూనె రుచివలె ఉండెను. 9రాత్రియందు మంచు పాళెము మీద కురిసినప్పుడు ఆ మన్నా దాని వెంటనే పడెను.

**Numbers 11**: ***The people lust for flesh, and loathe the manna.*** 11:1 And *when* the people complained, it displeased the LORD: and the LORD heard *it;* and his anger was kindled; and the fire of the LORD burnt among them, and consumed *them that were* in the uttermost parts of the camp. 11:2 And the people cried unto Moses; and when Moses prayed unto the LORD, the fire was quenched. 11:3 And he called the name of the place Taberah: because the fire of the LORD burnt among them. 11:4 And the mixt multitude that *was* among them fell a lusting: and the children of Israel also wept again, and said, Who shall give us flesh to eat? 11:5 We remember the fish, which we did eat in Egypt freely; the cucumbers, and the melons, and the leeks, and the onions, and the garlick: 11:6 But now our soul *is* dried away: *there is* nothing at all, beside this manna, *before* our eyes. 11:7 And the manna *was* as coriander seed, and the colour thereof as the colour of bdellium. 11:8 *And* the people went about, and gathered *it,* and ground *it* in mills, or beat *it* in a mortar, and baked *it* in pans, and made cakes of it: and the taste of it was as the taste of fresh oil. 11:9 And when the dew fell upon the camp in the night, the manna fell upon it.

## యెహోవాకు మోషే విన్నపము

10 జనులు తమ తమ కుటుంబములలో ఎవరి గుడారపు ద్వారమునొద్ద వారు ఏడ్వగా మోషే వినెను. యెహోవా కోపము బహుగా రగులుకొనెను.వారు ఏడ్చుట మోషే దృష్టికిని చెడ్డదిగా నుండెను. 11 కాగా మోషే యెహోవాతో యిట్లనెను – నీవేల నీ సేవకుని బాధించితివి?నా మీద నీ కటాక్షము రానీయక యీ జనులందరి భారమును నామీద పెట్టనేల? 12 నేనే యీ సర్వజనమును గర్భమున ధరించితినా? నేనే వీరిని కంటినా? పాలిచ్చి పెంచెడు తండ్రి పసిపిల్లను మోయునట్లు నేను వీరి తండ్రులకు ప్రమాణ పూర్వకముగా ఇచ్చిన దేశమునకు వీరిని నీ రొమ్మున ఎత్తుకొని పొమ్మని నాతో చెప్పుచున్నావు. 13 ఈ సమస్త ప్రజలకు ఇచ్చుటకు మాంసము నాకెక్కడిది? వారు నన్ను చూచి యేడ్చుచు –తినుటకు మాకు మాంసమిమ్మని అడుగుచున్నారు 14 ఈ సమస్త ప్రజలను ఒంటిగా మోయు నావలన కాదు; అది నేను భరింపలేని భారము; నీవు నాకిట్లు చేయదలచిన యెడల నన్ను చంపుము. 15 నామీద నీ కటాక్షము వచ్చిన యెడల నేను నా బాధను చూడకుండునట్లు నన్ను చంపుము.

***Moses complains of his charge.*** 11:10 Then Moses heard the people weep throughout their families, every man in the door of his tent: and the anger of the LORD was kindled greatly; Moses also was displeased. 11:11 And Moses said unto the LORD, Wherefore hast thou afflicted thy servant? and wherefore have I not found favour in thy sight, that thou layest the burden of all this people upon me? 11:12 Have I conceived all this people? have I begotten them, that thou shouldest say unto me, Carry them in thy bosom, as a nursing father beareth the sucking child, unto the land which thou swarest unto their fathers? 11:13 Whence should I have flesh to give unto all this people? for they weep unto me, saying, Give us flesh, that we may eat. 11:14 I am not able to bear all this people alone, because *it is* too heavy for me. 11:15 And if thou deal thus with me, kill me, I pray thee, out of hand, if I have found favour in thy sight; and let me not see my wretchedness.

## డెబ్బదిమంది పెద్దల నియామకము

16 అప్పుడు యెహోవా మోషేతో ఇట్లనెను – జనులకు పెద్దలనియు అధిపతులనియు నీవెరిగిన ఇశ్రాయేలీయుల పెద్దలలో నుండి డెబ్బదిమంది మనుష్యులను నాయొద్దకు పోగుచేసి ప్రత్యక్షపు గుడారమునకు వారిని తోడుకొని రమ్ము. అక్కడవారు నీతో కూడ నిలువబడవలెను. 17నేను దిగి అక్కడ నీతో మాటలాడెదను. మరియు నీ మీద వచ్చిన ఆత్మలో పాలు వారిమీద ఉంచెదను; ఈ జనుల భారమును నీవు ఒంటిగా మోయకుండునట్లు వారు దానిలో నొక పాలు నీతో కూడ భరింపవలెను. 18 నీవు జనులనుచూచి యిట్లనుము

– మిమ్మును మీరు రేపటికి పరిశుద్ధపరచుకొనుడి; మీరు మాంసము తిందురు. యెహోవా వినునట్లు ఏడ్చి– మాకు ఎవరు మాంసము
పెట్టుదురు? ఐగుప్తులో మాకు బాగుగానే జరిగినదని మీరు చెప్పుకొంటిరి గనుక యెహోవా మీకు మాంసమిచ్చును, మీరు తిందురు.
19 ఒక్కదినము కాదు, రెండు దినములు కాదు, అయిదు దినములు కాదు, పది దినములు కాదు, ఇరువది దినములు కాదు. 20 ఒక
నెల దినముల వరకు, అనగా అది మీ నాసికా రంధ్రములలో నుండి వచ్చి మీకు అసహ్యము పుట్టువరకు దానిని తిందురు;ఏలయనగా
మీరు మీమధ్య నున్న యెహోవాను నిర్లక్ష్యము చేసి ఆయన సన్నిధిని ఏడ్చి – ఐగుప్తులో నుండి యెందుకు వచ్చితిమనుకొంటిరి.
21 అందుకు మోషే – నేను ఈ జనులమధ్య ఉన్నాను; వారు ఆరు లక్షల పాదచారులు – వారు నెలదినములు తినుటకు వారికి
మాంసమిచ్చెదనని చెప్పితివి. 22 వారు తృప్తిగా తినునట్లు వారినిమిత్తము గొఱ్ఱెలను పశువులను చంపవలెనా? వారు తృప్తిగా తినునట్లు
సముద్రపు చేపలన్నియు వారినిమిత్తము కూర్చవలెనా? అనెను. 23 అందుకు యెహోవా మోషేతో ఇట్లనెను – యెహోవా బాహుబలము
తక్కువైనదా? నా మాట నీ యెడల నెరవేరునో లేదో యిప్పుడు చూచెదవు. 24 మోషే బయటికి వచ్చి యెహోవా మాటలను జనులతో
చెప్పి, జనుల పెద్దలలోనుండి డెబ్బదిమంది మనుష్యులను పోగుచేసి గుడారముచుట్టు వారిని నిలువబెట్టగా 25 యెహోవా మేఘములో
దిగి అతనితో మాటలాడి అతని మీద వచ్చిన ఆత్మలో పాలు ఆ డెబ్బదిమంది పెద్దలమీద ఉంచెను; కావున ఆ ఆత్మ వారిమీద నిలిచి
నప్పుడు వారు ప్రవచించిరి గాని మరల ప్రవిచింపవలేదు. 26 ఆ మనుష్యులలో నిద్దరు పాళెములో నిలిచియుండిరి; వారిలో ఒకనిపేరు
ఎల్దారు, రెండవ వానిపేరు మేదాదు; వారి మీదను ఆత్మనిలిచియుండెను; వారు వ్రాయబడినవారిలోను ఉండియు వారు గుడారమునకు
వెళ్లక తమ పాళెములోనే ప్రవచించిరి. 27 అప్పుడు ఒక యౌవనుడు మోషే యొద్దకు పరుగెత్తివచ్చి – ఎల్దారు మేదాదులు పాళెములో
ప్రవచించుచున్నారని చెప్పగా 28 మోషే ఏర్పరచుకొనినవారిలో నూను కుమారుడును మోషేకు పరిచారకుడునైన యెహోషువ –
మోషే నా ప్రభువా, వారిని నిషేధింపుమని చెప్పెను. 29 అందుకు మోషే – నా నిమిత్తము నీకు రోషము వచ్చెనా? యెహోవా ప్రజలం
దరును ప్రవక్తలగునట్లు యెహోవా తన ఆత్మను వారమీద ఉంచునుగాక అని అతనితో అనెను. 30 అప్పుడు మోషేయు ఇశ్రాయేలీయుల
పెద్దలును పాళెములోనికి వెళ్లిరి.

***Flesh meat promised. The Spirit rests on the elders.*** 11:16 And the LORD said unto Moses, Gather unto me seventy men of the elders of Israel, whom thou knowest to be the elders of the people, and officers over them; and bring them unto the tabernacle of the congregation, that they may stand there with thee. 11:17 And I will come down and talk with thee there: and I will take of the spirit which *is* upon thee, and will put *it* upon them; and they shall bear the burden of the people with thee, that thou bear it not thyself alone. 11:18 And say thou unto the people, Sanctify yourselves against to morrow, and ye shall eat flesh: for ye have wept in the ears of the LORD, saying, Who shall give us flesh to eat? for *it was* well with us in Egypt: therefore the LORD will give you flesh, and ye shall eat. 11:19 Ye shall not eat one day, nor two days, nor five days, neither ten days, nor twenty days; 11:20 *But* even a whole month, until it come out at your nostrils, and it be loathsome unto you: because that ye have despised the LORD which *is* among you, and have wept before him, saying, Why came we forth out of Egypt? 11:21 And Moses said, The people, among whom I *am, are* six hundred thousand footmen; and thou hast said, I will give them flesh, that they may eat a whole month. 11:22 Shall the flocks and the herds be slain for them, to suffice them? or shall all the fish of the sea be gathered together for them, to suffice them? 11:23 And the LORD said unto Moses, Is the LORD'S hand waxed short? thou shalt see now whether my word shall come to pass unto thee or not. 11:24 And Moses went out, and told the people the words of the LORD, and gathered the seventy men of the elders of the people, and set them round about the tabernacle. 11:25 And the LORD came down in a cloud, and spake unto him, and took of the spirit that *was* upon him, and gave *it* unto the seventy elders: and it came to pass, *that,* when the spirit rested upon them, they prophesied, and did not cease. 11:26 But there remained two *of the* men in the camp, the name of the one *was* Eldad, and the name of the other Medad: and the spirit rested upon them; and they *were* of them that were written, but went not out unto the tabernacle: and they prophesied in the camp. 11:27 And there ran a young man, and told Moses, and said, Eldad and Medad do prophesy in the camp. 11:28 And Joshua the son of Nun, the servant of Moses, *one* of his young men, answered and said, My lord Moses, forbid them. 11:29 And Moses said unto him, Enviest thou for my sake? would God that all the LORD'S people were prophets, *and* that the LORD would put his spirit upon them! 11:30 And Moses gat him into the camp, he and the elders of Israel.

## పూరేళ్లు

31 తరువాత యెహోవా సన్నిధినుండి ఒక గాలి బయలుదేరి సముద్రము నుండి పూరేళ్లను రప్పించి పాళెముచుట్టు ఈ ప్రక్కను
ఆ ప్రక్కను దినప్రయాణమంత దూరమువరకు భూమిమీద రెండు మూరల యెత్తున వాటిని పడజేసెను. 32 కావున జనులు ఆ దిన
మంతయు ఆ రాత్రి అంతయు మరుసటి దినమంతయు లేచి ఆ పూరేళ్లను కూర్చుకొనుచుండిరి; తక్కువ కూర్చుకొనినవాడు నూరు
తూములను కూర్చుకొనెను. తరువాత వారు తమకొరకు పాళెము చుట్టు వాటిని పరచిరి. 33 ఆ మాంసము ఇంక వారి పండ్లసందున
నుండగానే, అది నమలకమునుపే, యెహోవా కోపము జలముమీద రగులుకొనెను;యెహోవా తెగులు చేత వారిని బహుగా బాధించెను.
34 మాంసాపేక్షగల వారిని జనులు అక్కడ పాతిపెట్టినందున ఆ స్థలమునకు కిబ్రోతు హత్తావా అను పేరు పెట్టబడెను. 35 జనులు

కిబ్రోతు హత్తావానుండి హాజేరోతుకు ప్రయాణమైపోయి హాజేరోతులో దిగిరి.

***Quails are given.*** 11:31 And there went forth a wind from the LORD, and brought quails from the sea, and let *them* fall by the camp, as it were a day's journey on this side, and as it were a day's journey on the other side, round about the camp, and as it were two cubits *high* upon the face of the earth. 11:32 And the people stood up all that day, and all *that* night, and all the next day, and they gathered the quails: he that gathered least gathered ten homers: and they spread *them* all abroad for themselves round about the camp. 11:33 And while the flesh *was* yet between their teeth, ere it was chewed, the wrath of the LORD was kindled against the people, and the LORD smote the people with a very great plague. 11:34 And he called the name of that place Kibroth-hattaavah: because there they buried the people that lusted. 11:35 *And* the people journeyed from Kibroth- hattaavah unto Hazeroth; and abode at Hazeroth.